**పాల సీసాలు పెట్టిన శబ్దంతో మెలకువవచ్చింది బిందూకి. అంటే ఉదయం ఆరుగంటలన్నమాట. అయినా చిమ్మచీకటిగా ఉంది. ఎంత హీటింగ్ వేసుకున్నా డిసెంబర్ నెల చలి వణికిస్తూంది.**

ఇంకో ప్రక్కకు ఒత్తిగిలటానిక్కూడా మనసు రాని చలి. ఆ చలికి తోడు రివ్వున వీచే ఈదురు గాలి. ఓ అయిదారు బ్లాంకెట్లు కప్పుకుని వెచ్చగా పడుకోవాలన్పించే ఆ ఉదయపు వాతావరణంలో ఇల్లిల్లూ తిరిగి పాలసీసాలు పెట్టే మిల్క్‌మాన్‌కు బిందు ధన్యవాదాలు చెప్పకోకుండా ఉండలేకపోయింది.

# మనసులేని తండ్రి

## మాచర్ల హేమ

డోర్ బెల్ అదేపనిగా మ్రోగడంతో ఆలోచనలకు స్వస్తిచెప్పి. ధన్యవాదాలు చెప్పిన మనసుతోనే 'అబ్బబ్బ ఈ మిల్క్ మాన్‌కు వేళాపాళా లేదు కాసేపాగి వచ్చి డబ్బులు తీసుకోకూడదూ!' అని విసుక్కుంటూన్న తన మనస్తత్వానికి తనే వింతపడుతూ వెళ్ళి తలుపుతీసిన బిందూ ఎదురుగా, లేపినందుకు సారీ చెప్తూ-నీల్ చెయ్యి పట్టుకుని మరో చేత్తో చిన్న సూట్ కేస్ పట్టుకుని-నిల్చున్న సరయూని చూసి విస్తుపోయింది. "అదేమిటి సరయూ! ఇంత ప్రొద్దున్నే ఎక్కడికి ప్రయాణం?" అడిగింది ఆశ్చర్యంగా.

"బిందూ! శాశ్వతంగా శ్రీకాంత్‌ను విడిచి ఇండియా వెళ్తున్నాను. నాకిక టైమ్ లేదు. టాక్సీ వెయిట్ చేస్తూంది. నా ప్రయాణాన్ని గురించి అన్నీ వివరంగా ఇందులో వ్రాశాను. నీ స్నేహానికి చాలా కృతజ్ఞురాలిని-వస్తాను బిందూ" అంటూ తెల్లబోయి చూస్తున్న బిందు చేతిలో ఓ కవరుంచి కన్నీళ్ళు దాచుకునే ప్రయత్నంలో తల వంచుకుని త్వరత్వరగా వెళ్ళిపోయింది సరయూ. అనుకోని ఆ హఠాత్సంఘటనకు అవాక్కైన బిందూ"బై ఆంటీ" అంటూన్న నీల్ నెత్తుకుని ముద్దుపెట్టుకుని దించింది. వాడు తూనీగలా పరుగెత్తాడు తల్లి దగ్గరికి. ఇద్దరూ టాక్సీ ఎక్కి కదలేవరకూ ఉండి వెనుదిరిగినబిందూ మనసునిండా సరయూ నిండిపోయింది. బిందూ వాళ్ళ ప్రక్కయింటికి సరయూ వాళ్ళు వచ్చి దాదాపు ఆరు నెలలయింది. సరయూ 'తుళు' మాట్లాడ్తుంది.బిందూ తెలుగువాళ్ళమ్మాయి.ఏరెండు విభిన్న భాషలవారికయినా వారధిలాంటి ఇంగ్లీష్ ఆ ఆరునెల్ల కాలంలో వారిద్దరికీ మంచి స్నేహం కుదిర్చింది. వాళ్ళ పిల్లలు నీల్‌కూ, రుషికీ కూడా స్కూలు స్నేహం.

హఠాత్తుగా ఓ సంఘటన గుర్తొచ్చింది బిందూకి. ఒక రోజు చుట్టుప్రక్కల పిల్లలందరినీ పిల్చి ఆడుకుంటున్నారు నీల్, రుషీ. అమ్మానాన్న ఆట ఆడుకుంటున్నారు కాబోలు- రుషీ అడుగుతున్నాడు అందరినీ. "నువ్వు అమ్మవా. నాన్నవా. పాపవా?" అని. వెంటనే నీల్ గొంతు విన్పించింది,"నేనెవ్వరినీ కాదు తాతయ్యనవుతాను"అని. రుషీ అన్నాడు."ఈ ఆటలో తాతయ్య ఉండరు" అని."అయితే నేనీ ఆట ఆడను. నాన్నకు కోపం, అమ్మకు బాధ. పాపకు దెబ్బలు! ఈ ఆటేగా- నాకిష్టముండదు. తాతయ్యకయితే నవ్వడం. నవ్వించడం.కథలు చెప్పడం. ఆడుకోవడం ఇష్టం తెల్సా!" ఆవేశంగా ఘాట్లాడ్తూన్న ఆ అయిదేళ్ళ పసివాడు నీల్ మాటలువింటే వాళ్ళింటిలోంచి తరచుగా విన్పించే వాళ్ళ నాన్న శ్రీకాంత్ అరుపులు. కేకలు. నీల్ ఏడుపులకు ఏదో అర్థం స్ఫురించినట్లన్పించిందామెకు.

'ఆనాటి నీల్ మాటలకూ ఈనాటి సరయూ ప్రయాణానికీ ఏదో సంబంధం లేదు కదా!' అనుకుంటూ కవరు చించింది బిందూ.

డియర్ బిందూ! ముందుగా నీ స్నేహానికి కృతజ్ఞతలు చెప్పనీ. నిజంగా ఈ ఇంగ్లండ్‌లో గడిపిన ఈ మూడేళ్ళ నా జీవితంలో నాకు ఆనందాన్ని కల్గించిందీ, జీవితాంతం గుర్తుపెట్టుకోదగ్గదీ కేవలం నీ స్నేహం మాత్రమే. నీతో గడిపిన కొన్ని క్షణాలు తప్ప మిగిలిన ప్రతిక్షణమూ అంతులేని మానసికవ్యథ మాత్రమే మిగిల్చింది. నిజం బిందూ!

ప్రతిరోజూ మా ఇంట్లోంచి విన్పించే గొడవ, నీల్ ఏడుపూ నీకేనాడో మా కథ చెప్పే ఉంటాయి. కానీ ఏనాడూ ఏ విష




యమూ తరచి అడగని నీ సంస్కారాన్ని ఎలా అభినందించాలో తెలియడంలేదు బిందూ! నీలో నాకు ఒకప్పటి ప్రియమిత్రురాలు. ప్రేమమయి అయిన రూప కనిపించేది. రూపను నేనే చేతులారా నా భర్త శ్రీకాంత్ కోసం దూరం చేసుకున్నాను. ఇంతకూ నేనెందుకు వెళ్ళిపోతున్నానో చెప్పనేలేదు కదూ! నీల్ కోసం — కేవలం నీల్ కోసం బిందూ! శ్రీకాంత్ స్వార్థపరత్వంలోని రాక్షసత్వం నీల్‌ను నా నుండి దూరం చేయకుండా వుండటానికి. వాడిని రక్షించడం కోసం వెళ్ళిపోతున్నాను.

శ్రీకాంత్ ఎలాంటివాడో నీకు కొంత అర్థమయి వుంటుంది కదూ! డబ్బు ఎలా ఖర్చుచేయాలో, డబ్బుతో ఇంకా ఏం చెయ్యాలో తెలియనంత ధనవంతుల ఏకైక సంతానం అతడు. ఆ వూరి వాళ్ళంతా అతడి తండ్రిగారి ఆజ్ఞ తు.చ. తప్పకుండా శిరసావహిస్తే, శ్రీకాంత్ ఆజ్ఞ తు.చ. తప్పకుండా ఆచరించేవారు అతడి తండ్రి సుధాకర్ శెట్టి గారు, తల్లి శాంభవీదేవిగారు.

ప్రపంచంలోకెల్లా శ్రీకాంత్ ఒక ప్రత్యేక వ్యక్తి. అతడి మాటకు ఎదురు లేదు. ప్రతి ఒక్కరూ అతడికి దాసోహం అనాల్సిందే. అతడిని గౌరవించి తీరాల్సిందే. అలాంటి వాతావరణంలో పెరిగిన శ్రీకాంత్ మనసులో తనపై తనకే అదొక రకమైన గర్వం లాంటి భావం స్వార్థచింతన తప్ప మరో ఆలోచనకు స్థానమే లేకుండా పోయింది.

పెళ్ళిలో అతడి అందానికి ముగ్ధురాలినై మురిసిపోయిన నేను, కొద్దికాలంలోనే అర్థమైన అతడి స్వార్థపరత్వానికి, గర్వానికి క్రుంగిపోయాను. అతడి మనస్తత్వం అర్థం చేసుకున్న నేను అతడి కనుగుణంగా నడుచుకునేదాన్ని. అతడి ఇష్టానికి వ్యతిరేకంగా ఏ పని చేసినా అతడు సహించేవాడు కాదు.

తోబుట్టువులు లేని నాకు తోబుట్టువు కన్నా ఎక్కువైన నా స్నేహితురాలు రూప. శ్రీకాంత్ ఇంట్లో వున్న సమయాల్లో వచ్చినా, ఆమెతో నేను మాట్లాడినా సహించలేక పోయేవాడు సరికదా, ఆమెతో స్నేహం మానమని, లేకుంటే ఆమెకు తనే చెప్తానని బెదిరించేవాడు.



నా కత్యంత ఆత్మీయురాలు, సన్నిహితురాలైన రూపను అవమానించి బాధించడం ఇష్టంలేని నేను క్రమంగా రూపకు దూరం కాసాగాను. "పెళ్ళై మారిపోయావుకదూ!" అంటూ కన్నీళ్ళతో ప్రశ్నించిన నెచ్చెలికి శ్రీకాంత్ గురించి చెప్పడానికి మనసొప్పక, చెప్పి ఆమెను మరింత బాధకు గురిచేయడం ఇష్టంలేక, అపురూపమైన రూప స్నేహం కోల్పోతున్నాననే భరించలేని ఆవేదనను నాలోనే దాచుకుని ఉదాసీనంగా ఉండిపోయాను.

ఆరోజు శ్రీకాంత్ క్లాస్‌మేట్ రమేష్‌ను అతడు పనిచేస్తున్న ఫ్యాక్టరీ స్వంత ఖర్చులతో జర్మనీకి పంపిందనే వార్త తెలిసిన రోజు, శ్రీకాంత్‌లోని ఈర్ష్య, స్వార్థం మరో మెట్టు పైకెళ్ళాయి. ఎక్కువ క్వాలిఫికేషన్స్ లేకున్నా అతడి తాతలు, తండ్రులు సంపాదించిన పలుకుబడీ, డబ్బూ అతడిని ఇంగ్లండ్ పంపించి ఓ కార్ల కంపెనీలో ఇంజనీర్‌ను చేశాయి.

ఒక్కగా నొక్క కొడుకు తనను విడిచి అంతదూరం వెళ్ళొద్దని వేడుకున్న కన్నతల్లి కన్నీరుగాని, అయిదునెలల చూలింతగా ఉండి కొడుకు పుట్టేవరకూ ఆగమన్న అర్ధాంగి ఆవేదన కానీ అతడిని ఆపలేకపోయాయి.

అతడికి మనసులేదు బిందూ! ఉన్నా అందులో ప్రేమ, మమత, మమకారం మచ్చుకైనా లేవు. కనీసం ఆ అపూర్వ పదాల అర్థం కూడా తెలియదతడికి.

అతడు వెళ్ళిన నెల రోజులవరకూ నిరీక్షించాను నాకు ఉత్తరం వస్తుందేమోనని. కానీ, క్షేమంగా చేరినట్లు వాళ్ళ నాన్నగారికి టెలిగ్రాం తప్ప మరెవరికీ ఉత్తరమే లేదు. ఉండబట్టలేక నేనే వ్రాశాను. కానీ, దానికి జవాబు లేదు. ఎప్పుడో రెండు మూడు నెలల కొకసారి మా మామగారికి ఉత్తరం వ్రాసేవాడు కానీ అందులో నా పేరే ఉండేదికాదు. గర్భిణీగా ఉన్న నా ఆరోగ్యం గురించి కానీ, తర్వాత పుట్టిన నీల్ గురించి కానీ ఒక్కముక్క కూడా వ్రాయలేదతడెప్పుడూ! నా మనసులో అంతులేని ఆవేదన. ఎంతమందిఉన్నా భరించలేని ఒంటరితనం. అప్పుడప్పుడు అభిమానాన్ని చంపుకొని నీల్ గురించి ఎన్నో వ్రాసేదాన్ని. కానీ అతడినుండి మాత్రం నిరాశే ఎదురయ్యేది నాకు. అసలు నాగురించే మర్చిపోయాడా? నేననేదాన్నొకదాన్ని ఉన్నాననే గుర్తేలేదా కనీసం నీల్‌నైనా చూడాలనిపించదా అతడికి? నేనూ, నీల్, ఎప్పుడైనా వెళ్తామూ అక్కడికి? జవాబు రాని సందేహాలు మనసును దొలిచేస్తుంటే ఎప్పుడూ పూజలూ, వ్రతాల్లో లీనమై ఉండే అత్తగార్నీ, డబ్బు, వ్యాపారం వ్యవహారాల్లో మునిగితేలే మామగార్నీ అడగాలని పరుగెత్తే నాకు ఆత్మాభిమానం అడ్డుపడేది. 'నీ భర్త నీకువ్రాయాలి కానీ రమ్మని, మరెవ్వరినో ఎలా అడుగు

# మందార మకరందాలు

## నిజమూ దేవుడెరుగు

లోకం నిజాన్ని ఒప్పుకోదు. నిజంలా కనపడే నిజమైతేనే ఒప్పుకుంటుంది. వైశంపాయనుడనే యోగ్యుడయిన కుర్రాడు మహాశ్వేత అనే అమ్మాయిని చూసి నువ్వే నా ప్రియురాలవన్నాడు. ఛీ ఫో అంది ఆవిడ. (లోకం ఎలా అంటుందో అలాగే.) వాళ్ళనాన్న కూడా అలాగే అతణ్ణి గురించి భావించాడు. కాని ఆ అమాయకుడు నిజం మాట్లాడాడని నిరూపించే మార్గంలేదు కవి చెబితే తప్ప.

ప్రవిశంతీ గృహద్వారం వివలితవదనా విలోక్య పంథానమ్।
స్కంధే గృహీత్వా ఘటం హాహానష్టేతి రోదిషి సఖి కిమ్॥

ఇంటి గుమ్మంలో అడుగుపెడుతూ వెనకవైపు వీధిలోకి చూస్తూ భుజాన కుండ పెట్టుకుని. అయ్యో పగిలిపోయిందని ఏడుస్తావెందుకే సఖీ.

ఆ అబ్బాయి వస్తానన్నాడుకదా అని మంచినీళ్ళ కోసం చెరువుగట్టు కెళ్ళి ఇంత సేపు చూచింది. ఇక రాడనుకుని నీళ్ళు పట్టుకుని ఇంటికి చేరుకునే సరికి చెరువుగట్టుకు నడుస్తూ కనపడ్డాడు. వెనక్కి తిరిగి చూస్తూ లోపలికి రావడంలో కుండ గుమ్మానికి కొట్టుకుని దభేల్మని పడింది. ఆ అమ్మాయి అయ్యో అయ్యో అంది— ఎదురింటి గడసరి గమనించింది. నీళ్ళు మళ్ళీ తేవాలేమో వెళ్ళు అంటోంది.

విశృంఖ లాంత్వాం సఖి దృష్ట్వాకుచేన తరల తర దృష్టిం।
ద్వారస్పర్శమిషేణ చాత్మ గురుక ఇతి పాతయిత్వా విభిన్నః॥

చంచల దృష్టితో వ్యాకులంగా (విశృంఖలంగా) వున్న నిన్ను చూచి భారంగా తానెందుకు నిన్ను బాధించాలనుకుని ఈ కుండ తనంతతానే ద్వారాన్ని తాకి కింద పడేయించుకుని పగిలింది. అంటే నీ తప్పుకాదు కుండదే తప్పు అంటూ, మీ అత్తగారికి నేనేదో సమాధానం చెబుతాలే నువ్వు వెళ్ళిరా అంటోంది స్నేహితురాలు. పాపం ఆ అమ్మాయి ఏ పాపం ఎరుగదేమో—మళ్ళీ మాత్రం నీళ్ళకు వెళ్ళక తప్పలేదు.

—సౌఖరి

---

తావు నిన్ను పంపించమని' అని నిలదీసే మనసుకు జవాబు చెప్పలేక నిస్సహాయంగా ఆగిపోయేదాన్ని.

నీల్ ఆలనా పాలనలో వాడి ఆటపాటల్లో ఏదో చెప్పలేని తృప్తి లభించేది నా మనసుకు. ప్రతి సాయంత్రం వాడితో ఆట అందరికీ కనులవిందు. కానీ వాడి నాన్న లేని వెలితి నా మనసునిండా.

ఒక రోజు తోటలో నీల్‌తో ఆడుకుంటున్న మామగారు నన్ను పిలిచారు. "చూడమ్మా సరయూ! నీల్ మూడేళ్ళ వాడయ్యాడు. వాళ్ళ నాన్నను చూపించమని అడుగుతున్నాడు. ఎప్పుడు వెళ్తావో చెపితే టికెట్లు బుక్ చేయిస్తాను." నాలో ఆనందం పాలపొంగులా పెల్లుబికింది కానీ అంతలోనే శ్రీకాంత్ పిలవలేదనే ఆలోచన ఆ ఆనందపు పొంగుపై నీళ్ళు చిలకరించింది. మౌనంగా నిలబడిన నా ఆలోచనల నర్థం చేసుకున్న మామగారు అన్నారు—

"నాకు తెలుసమ్మా సరయూ! నీవేం ఆలోచిస్తున్నావో-శ్రీకాంత్ పిలవలేదనే కదూ! వాడిగురించి నీకు తెల్సుకదమ్మా! నీకన్నా నాకన్నా వెయ్యిరెట్లు ఆత్మాభిమానం. పౌరుషం కలవాడు. ఎవరైనా తమంత తాము వెళ్ళాల్సిందే తప్పితే వాడు పిలవడు ఎవ్వరినీ. వాడి గురించి కాదుగానీ నీల్‌కోసం వెళ్ళు తల్లీ!" అన్నారు.

సుదీర్ఘమైన మూడు ఒంటరి యుగాలనంతరం అతడిని చూడబోతున్న నాకు అంతులేని సంతోషంగా వుంది. మూడేళ్ళ నీల్‌ను ఎత్తుకుని ముద్దు పెట్టుకుంటూ చెప్పాను. "నాన్న దగ్గరికి వెళ్తున్నాం రా!" అని. వాడు పుట్టినప్పటి నుండీ అందరూ నాన్న ఎవరో ఎక్కడున్నాడో ఫొటోలు చూపిస్తూ అన్నీ చెప్పడం వలన వాడికి "నాన్న" అంటే బాగా తెల్సు. వాడు సంతోషంతో గంతులు వేస్తూ ఇల్లంతా తిరుగుతూ అందరికీ చెప్పాడు— "నాన్న దగ్గరికి వెళ్తున్నాం" అని.

అంత సంతోషంలోనూ నా మనసులో ముల్లుగా గ్రుచ్చుకుని బాధించేదో విషయం— శ్రీకాంత్ వెళ్ళింతర్వాత ఆ మూడేళ్ళలో మామగారికి వ్రాసిన ఉత్తరాల్లో నయినా నీల్ ఎలా ఉన్నాడని గానీ. నీల్ ఫొటోలు పంపించమని గానీ. కనీసం నీల్ అనే రెండక్షరాలు కూడా ఒక్కసారైనా వ్రాయలేదు. క్రొత్తచోటు. పని గొడవల్లో మర్చిపోయారని నన్ను నేను మభ్యపెట్టుకుని నీల్ ఫొటోలు పంపిస్తూ, నీల్ గురించి పెద్ద ఉత్తరం వ్రాస్తే దానికి సమాధానం రాలేదు.

"అమ్మా! నాన్న నన్ను ఎత్తుకుంటారా- ఆడుకుంటారా? తాతయ్యలాకథలు చెప్తారా?" అని కుతూహలంగా అడిగే చిన్నారి నీల్ ప్రశ్నలకు బాధాపీడిక విడిలించి- "అవును నీల్. నాన్న నిన్నెప్పుడూ చూడలేదుకదూ! నిన్ను చూడాలని ఉందట. 'నా చిన్నారి నీల్ ఎలా ఉన్నాడు? వాడిక్కడికి రాగానే బోలెడన్ని బొమ్మలు కొనిస్తాను' అంటూ ఏమేమో వ్రాశారు తెల్సా?" అంటూ కల్పితాలు చెప్పేదాన్ని. "మంచి నాన్న కదూ అమ్మా!" అనే మాటలకు బాధగా ఉండేది. బిందూ! ఆ పసి మనసులో నాన్న గురించి ఎన్ని ఆలోచనలని! ఆ చిన్ని మనసు నొప్పించకుండా ఎన్ని అబద్ధాలు చెప్పాల్సి వచ్చేదో!

ప్రయాణం చేసినంతసేపూ అవన్నీ గుర్తు చేసుకోకుండా ఉండడానికి ప్రయత్నిస్తూ, 'ఈ మూడేళ్ళలో కాస్తయినా అతడి తొందరపాటు. కోపం మాయమయి సహనం నేర్చుకుని ఉంటారు' అనుకుంటూ నీల్ అడిగే ప్రశ్నలకు ఓపికగా సమాధానాలు చెప్తూ కూర్చున్నాను. కానీ నా మనసులో ఎక్కడో అంతర్లీనంగా ఓ సందేహం-'నాన్నను కల్సుకోబోతున్నానని కమ్మని కలలు కంటూన్న నీల్ పసి మనసుకు ఎదురు దెబ్బ తగలదు కదా?' అని. మళ్ళీ నాకు నేనే 'ఏ తండ్రికయినా కొడుకు మీద ప్రేమ ఉండదా? అందులో మరీ ముద్దుగా ఉండే నీల్‌ను చూచింతర్వాత వాడిని ఎవరైనా ప్రేమించకుండా ఉంటారా!' అనుకుంటూ నాకు నేనే సర్ది చెప్పుకునే దాన్ని. ఎన్నెన్నో విభిన్నమైన ఆలోచనలు. మధురోహలు. సందేహాలతో మొదలైన ప్రయాణం ముగిసి "హిత్రో" ఏర్‌పోర్ట్ చేరుకున్నాను నీల్‌తో. ఏర్‌పోర్ట్‌లో హుందాగానిల్చున్న శ్రీకాంత్‌ను చూడగానే ఇనుమడించిన ఉత్సాహంతో నీల్‌కు చూపించానతడిని. ఇంట్లో నాన్న ఫొటోతో కబుర్లు చెప్పిన వాగుడుకాయ నీల్—ఠీవిగా నిల్చున్న శ్రీకాంత్‌ను చూసి సిగ్గుపడి అమ్మకొంగు పట్టుకుని వెనక దాక్కున్నాడు.

దూరం నుంచే నా వేలు పట్టుకుని నడుస్తున్న నీల్‌ను చూసిన శ్రీకాంత్ లోని సంతోషమంతా ఆవిరైపోయింది.

"వీడినెందుకు తీసుకొచ్చావు?" ముఖం





ప్రొఫెసర్ యలవర్తి నాయుడమ్మకు రాజాలక్ష్మి ఫౌండేషన్ అవార్డును అందజేస్తున్న ఆ సంస్థ మేనేజింగ్ ట్రస్టీ శ్రీ పి. వి. రమణయ్యరాజా. ప్రక్కఫొటో : రాజాలక్ష్మి ఫౌండేషన్ అవార్డు ప్రదానోత్సవంలో పాల్గొన్న ప్రముఖులతో ఫౌండేషన్ ట్రస్టీలు. కూర్చున్నవారు ఎడమనుంచి కుడికి- : శ్రీయుతులు పి వి. ఆర్. కె. ప్రసాద్, జి. రామానుజులునాయుడు, టి. రమాప్రసాదరావు, ప్రొఫెసర్ నాయుడమ్మ, ఆవుల సాంబశివరావు, కె. వి. కృష్ణారావు, డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి, ఎస్. గోపాలరెడ్డి; నిల్చున్నవారు- ఎడమనుంచి కుడికి : శ్రీ పి. వెంకటరావు, శ్రీ పి.వి. రమణయ్యరాజా, శ్రీమతి మహాలక్ష్మిరాజా

చిట్లించుకుంటూ అడిగిన అతని ప్రశ్నకు దెబ్బతిన్నట్లయింది నా మనసు. తన నెత్తుకుంటాడని ఆశగా చూస్తున్న నీల్ ముఖం శ్రీకాంత్ చిరాకుకు చిన్నబోయింది. ఎంతో ఆదరంగా పలకరిస్తాడనుకున్న శ్రీకాంత్ విసుగుదలకు అవమానపడిన మనసుతో ఉబికి వచ్చే దుఃఖాన్నణచి పెట్టుకుని నీల్ నెత్తుకుని కారెక్కాను.

నీల్ లేత మనసులో ఎన్నో ప్రశ్నలు అమ్మనడగాలని- కానీ శ్రీకాంత్ ముఖం చూస్తూ భయం వేసింది మాట్లాడాలంటే.

ఆ మరునాడు శ్రీకాంత్ లేకుండా చూసి అడిగాడు నీల్ "అమ్మా నువ్వు నాన్న గురించి అబద్ధం చెప్పావుకదూ" అని. వాడిని ఒడిలోకి తీసుకుని తల నిమరడం తప్ప శూన్యమైన నా మనసుతో మరేం చేయలేకపోయాను.

రోజు రోజుకూ నీల్- శ్రీకాంత్ మధ్య శత్రుత్వం అధికం కావడమేగానీ ఏమాత్రం సామరస్యం కుదరలేదు. స్వార్థం తప్ప మరోటి ఎరుగని శ్రీకాంత్‌కు నేను తన పని తప్ప నీల్‌కు ఏం చేసినా ఈర్ష్య ముంచుకొచ్చేది.

ఆ పసివాడి ఒంటిమీద ఏదో ఒక నెపం పెట్టి దెబ్బలు వెయ్యందే అతడి ఈర్ష్య చల్లారేది కాదు. మొదటిసారి దెబ్బలు తిన్న నీల్ హృదయవిదారకమైన ఏడుపుకు నా మనసు విలవిలలాడింది. ఇదేమని అడిగిన నన్ను కోపంతో నెట్టివేసి ఇంట్లోంచి వెళ్ళిపోయిన అతడు తిరిగి రెండు రోజులకు కానీ ఇంటికి రాలేదు. తన కొడుకుపైన, అంత చిన్న వాడిమీద అంత కసి, అకారణ కోపం ఎందుకో నాకు అర్థం కాకపోయేది. ఎన్నోసార్లు వాడిమీద కోపమెందుకో చెప్పమని అర్థించాను. ఎన్నోసార్లు వాడిని కొట్టొద్దని బ్రతిమాలాను కానీ! బిందూ! బహుశః శ్రీకాంత్‌కే అర్థం కాదేమో వాడిమీద తనకెందుకంత కోపమో?

"నాన్నకు నేనంటే ఇష్టం లేదమ్మా- తాతయ్య దగ్గరికి వెళ్ళిపోదాం" అనే వాడి జాలి మాటలకు హృదయం ద్రవించిపోయి అతి కష్టం పైన వాడి ముందు కన్నీళ్ళు ఆపుకునేదాన్ని.

కాలం గడిచినకొద్దీ శ్రీకాంత్ నీల్‌పై చూపించే కోపం, ఈర్ష్య, క్రూరత్వం వలన అతడంటే నా మనసులో అసహ్యం పేరుకుపోసాగింది. ఇప్పుడతడి అందమైన రూపంలోని సౌందర్యం మాయమయి అతడిని తల్చుకుంటేనే కంపరం కల్గుతోంది. అతడిమీద ప్రేమ లేదు- గౌరవం లేదు! మిగిలింది కేవలం అసహ్యం, కశి మాత్రమే.

అతడిని వదిలేసి నీల్‌ను తీసుకుని వెళ్ళిపోవాలనే కోరిక ఎన్నోసార్లు ఎంతో బలీయంగా కల్గింది. కానీ తన చేతులతో పువ్వులా పెంచిన తల్లి లేని ఒక్క-గానొక్క కూతురి జీవితం విచ్ఛిన్నమైందనే దుర్వార్తవిని భరించలేని అనారోగ్యం ఉంది మా నాన్నకు. అందుకే నేను నా జీవితంగురించి నీల్ గురించి రమ్యమైన కల్పితాలతో రూపొందించిన అక్షరవత్తుల లేఖలే ఆయనలో చైతన్యాన్ని నింపుతున్నాయి. ఆ లేఖలు ఆగిపోయిన మరుక్షణంలో ఆయనలోని జీవం ఆరిపోతుందన్నది మాత్రం సత్యం. అందుకే బిందూ అందుకే. నేను శ్రీకాంత్‌తోడి ఊబి లాంటి జీవితంనుండి బయట పడడానికి ప్రయత్నం చేయలేకపోయాను. శ్రీకాంత్‌పై కసి తీర్చుకోలేకపోయాను. నా నీల్‌ని దెబ్బల బారినుంచి రక్షించలేకపోయాను.

బిందూ! ప్రపంచంలో శ్రీకాంత్‌లాంటి వాళ్ళుంటారంటే నమ్మలేవు కదూ! నాకెప్పుడూ అనిపిస్తుంది తప్పంతా అతడి తల్లిదండ్రులు అతడిని పెంచినతీరులో వుందని. నీల్ పుట్టే వరకూ నాకిష్టం లేకపోయినా అతనికిష్టమైన విధంగా ప్రవర్తించేదాన్ని. కానీ నీల్ పుట్టిన తర్వాత వాడిమీద, అమ్మా అంటూ చేతులు చాచే వాడిమీద శ్రద్ధాసక్తులు కనబర్చకుండా, ప్రేమ చూపకుండా ఎలా వుండాలి చెప్పు? ఏ తల్లి అయినా అలా వుండగలదా?

కానీ! శ్రీకాంత్ ఉదేశ్యంలో నీల్ మీది కన్నా నేను శ్రీకాంత్‌పైనే మనసంతా కేంద్రీకరించి అతడినో దేవుడిలా కొలవాలి. నీల్ ఏమైపోయినా వాడిని పట్టించుకో కూడదు. నీల్‌కు దెబ్బలు తప్పించాలనే తపనలో శ్రీకాంత్ ఇంట్లో వుండే సమయంలో వాడిని పట్టించుకోవడమే మానేశాను. ఆకలయితే అందుబాటులో వున్నదేదో తింటే తింటాడు లేకుంటే అలాగే పడి నిద్రపోతాడు.

వాడిపై అంతులేని జాలితో మనసు ఆర్ద్రమైపోతున్నా ఎన్నో రోజులుగా శ్రీకాంత్ లేశ మాత్రమైనా మారకపోతాడా అని ఎదురు చూశాను. కానీ ఇక నిరీక్షించే ఓపిక నాకూ, దెబ్బలు తినే సత్తువ నీల్‌కూ లేదు. ఇండియాలో హాయిగా తాతయ్యల దగ్గర పెరిగే నీల్‌ను తీసుకొచ్చి ఈ రాక్షసుడి చేతిలో దెబ్బలు తినిపించినందుకు

పశ్చాత్తాపంతో నా మనసు దహించుకుపోయింది.


అందుకే బిందూ! అందుకే నీల్ కోసం.... కేవలం నా చిన్నారి నీల్ కోసం యీ రాక్షసుడిని వదిలి వెళ్ళిపోతున్నాను. నిజంగా ఈ నిర్ణయం తీసుకున్న తర్వాత నామనసు కెంత శాంతిగా ఉందని! ఇంకా కొంతకాలం ఇలాగే ఉంటే శ్రీకాంత్ చేతిలో నీల్ హతమో లేక నా చేతిలో శ్రీకాంత్ హత్య చెయ్యబడడమో మాత్రం ఖాయం. ఒకవేళ అలాంటిదేం జరగకుండా ఏ విధో ఆపినా పూరిగా కళ్ళైనా తెరిచి లోకాన్ని చూడని పసిమొగ్గ నీల్ శ్రీకాంత్ కారుమేఘం నీడలో పెరిగితే తండ్రిపై అసహ్యం పెంచుకోవడమే కాదు, వెన్నెల వెదజల్లాల్సిన వాడి భవిష్యత్తూ అంధకారమైపోతుంది. ఇప్పటికే ఆలస్యం జరిగిపోయింది. ఇంకా వాడి మనసులో జడత్వం. రాక్షసత్వం చోటు చేసుకోకముందే ఇక్కడి నుంచి శ్రీకాంత్‌కు దూరంగా ఇండియా వెళ్ళిపోతున్నాను. ఒకవేళ శ్రీకాంత్ అక్కడికి వచ్చినా అతడి నీడ కూడా నీల్‌పై పడనివ్వను.

బిందూ! అప్పుడప్పుడు ఉత్తరాలు వ్రాస్తుంటావు కదూ! నీ లేఖలే నా ఒంటరి జీవితానికి ధైర్యాన్నిస్తుంటాయని ఆశిస్తూ—

నీ సరయూ.

ఉత్తరం పూర్తిచేసి భారమైన మనసుతో నిట్టూర్చిన బిందూకి ఏనాడో ఎక్కడో చదివిన విషయం లీలగాగుర్తొస్తూంది- కొంతమంది తండ్రులకు తమ మొదటి సంతానంపై ఈర్ష్య ఉంటుందని. ఎందుకంటే అంతవరకూ తనపై ఎంతో శ్రద్ధ వహిస్తూ తన కన్ని పనులూ చేసిపెడ్తున్న భార్య శిశువు కల్గిన మరుక్షణం నుంచీ అన్నీ మర్చిపోయి పాపనే తన సర్వస్వం అనుకుంటుంది. ఆమె ఆలోచనలన్నీ పాప చుట్టే తిరుగుతుంటాయి! ఆమె ఏది మాట్లాడినా పాపగురించే. ఆమె మనసూ, సమయం అంతా పాప కోసమే అంకితం చేస్తుంది. అది భరించలేని భర్త తను ఒంటరి వాడైనట్లు భావించుకుని శిశువుపై అసూయ పడ్తాడని. ఇది శ్రీకాంత్‌కు అన్వయించదు కదా! ఏది ఏమయినా అతడు సైకియాటిస్ట్‌కు చూపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కానీ ఎవరు చెప్పినా వినని మూర్ఖుడతడు అనుకుంది బిందూ. ●



277 F-242 TEL